www.nagaranijam.com PRGI/RNI NO : APTEL/2013/54450

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| సంపుటి : 13 | సంచిక : 255 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 4గురువారండిసెంబర్,2025 | పేజీలు : 4+4 | ₹ 3 |
| Volume : 13 | Issue : 255 | Rangareddy | Editor : Yela.Purushotham | 4, Thursdayday, December, 2025 | Pages : 4 +4 | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

నగరనిజం

తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562

Email Id : nagaranijam@gmail.com

Website : www.nagaranijam.com

## ఇండిగో ఎయిర్ లైన్స్ లో కొనసాగుతున్న అంతర్గత సంక్షోభం

- హైదరాబాద్ నుండి దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన 19 విమాన సర్వీసులను రద్దు చేసిన ఇండిగో ఎయిర్ లైన్స్
- దేశంలోని వివిధ ప్రధాన నగరాల నుండి హైదరాబాద్ కు రావాల్సిన 21 విమాన సర్వీసులను సైతం రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన అధికారులు
- విమానా సర్వీసుల రద్దుకు అంతర్గత సమస్యలు,సాంకేతిక సమస్యలు కారణంగా చెబుతున్న ఎయిర్పోర్ట్ వర్గాలు



రాజేంద్రనగర్,డిసెంబర్ 3 (నగరనిజం ప్రతినిధి):ఇండిగో ఎయిర్ లైన్స్ సంస్థలో అంతర్గత సంక్షోభం కొనసాగుతోంది. దీంతో బుధవారం నాడు హైదరాబాద్ నుండి దేశంలోని వివిధ ప్రధాన నగరాలకు వెళ్లాల్సిన పలు విమాన సర్వీసులతోపాటు హైదరాబాద్కు రావాల్సిన విమాన సర్వీసులను సైతం రద్దు చేస్తున్నట్లు ఎయిర్ పోర్ట్ వర్గాలు ప్రకటించాయి.ఎయిర్ పోర్ట్ వర్గాల కథనం ప్రకారం..... బుధవారం నాడు హైదరాబాద్ నుండి పూణే, ఢిల్లీ, గౌహతి, వైజాగ్, అహ్మదాబాద్, కోల్ కత్తా, కడప, రాజస్థాన్ (జోద్ పూర్), లక్నో, బెంగళూరు, అమృత్ సర్, కొచ్చి, వడోదర, పాట్నా వెళ్లాల్సిన 19 విమాన సర్వీసులను రద్దు చేసినట్లు ఎయిర్పోర్ట్ అధికారులు ప్రకటించారు. అదేవిధంగా దేశంలోని వివిధ ప్రధాన నగరాల నుండి హైదరాబాద్ కు రావాల్సిన 21 విమాన సర్వీసులను సైతం రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. గురువారం నాడు కూడా ఇదే పరిస్థితి కొనసాగుతుందని అధికారులు ప్రకటించారు. ఇండిగో ఎయిర్ లైన్స్ సంస్థ సిబ్బందిలో నెలకొన్న అంతర్గత సమస్యలతో పాటు సాంకేతిక సమస్యల కారణంగా విమాన సర్వీస్ లను రద్దు చేస్తున్నట్లు ఎయిర్ పోర్ట్ అధికారులు ప్రకటించారు. సమస్య పరిష్కారం అయ్యేవరకు ప్రయాణికులు సహకరించాలని ఎయిర్ పోర్ట్ అధికారులు విజ్ఞప్తి చేశారు. మరోవైపు సంక్షోభం నేపథ్యంలో హైదరాబాదు నుండి దేశంలోని వివిధ ప్రధాన నగరాలకు వెళ్లాల్సిన పలు ఇండిగో విమాన సర్వీసులను రద్దు చేయడం పట్ల ప్రయాణికులు పెదవి విరుస్తున్నారు. ప్రయాణాలకు సంబంధించి ముందస్తుగా తాము ప్రయాణ టికెట్లు బుక్ బుక్ చేసుకోవడం జరిగిందని, ఇప్పుడు సడన్ గా అధికారులు విమాన సర్వీసులను రద్దు చేస్తే తమ పరిస్థితి ఎలా అని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఇండిగో ఎయిర్ లైన్స్ అధికారులను ప్రయాణికులు అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

## నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పసుపులేటి శ్రీలత



ఖమ్మం: (నగర నిజం ప్రతినిధి) డిసెంబర్ 3,నేలకొండపల్లిలో గడప గడపకు ప్రచారం నిర్వహించారు.వార్డుల్లో ప్రతి ఓటరు ను కలిసి తనకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు.తనను నేలకొండపల్లి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సేవ చేసేందుకు సర్పంచ్ గా తనకు ఒక అవకాశం కల్పిస్తే ఇచ్చిన మాట నిలబెట్టుకుంటానని అమె తెలిపారు. ప్రచారం లో కాంగ్రెస్ నాయకులు బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న, మైసా శంకర్,వంగవీటి నాగేశ్వరరావు, చిలకల సీతారావమ్మ తదితరులు పాల్గొన్నారు

## రంగాపూర్ ఏడో వార్డులో నెంబర్ నవపేట్ శ్రీనివాస్ గౌడ్ ఏకగ్రీవం



షాద్ నగర్, 3 డిసెంబర్ (నగర నిజం) :నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామపంచాయతీ ఏడో వార్డుకు నెంబర్ నవపేట్ శ్రీనివాస్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన వార్డు సభ్యుడిని అభినందిస్తూ కొత్తూరు పెప్సీ కృష్ణ గౌడ్, ఫోటోగ్రాఫర్ అధ్యక్షులు గోపాల్ రాథోడ్, పాండురంగారెడ్డి కలిసి ఘనంగా సన్మానించారు.గ్రామాభివృద్ధి కోసం స్థానిక ప్రజల విశ్వాసాన్ని నెరవేర్చేందుకు కృషి చేస్తానని వార్డు నెంబర్ నవపేట్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## భూభారతిలో నియమ నిబంధనలు కఠినతరం: మంత్రి పొంగులేటి



హైదరాబాద్ డిసెంబర్ 3 (నగరనిజం న్యూస్ ): భూభారతిలో నియమ నిబంధనలు కఠినతరం చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భయంకరమైన ధరణిని బంగాళఖాతంలో వేస్తామని గతంలో చెప్పామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి చిన్న విషయానికి కోర్టుకు వెళ్లకుండా భూభారతి తయారు చేశామని, 9 లక్షల ఫిర్యాదుల్లో న్యాయపరమైనవి పరిష్కరించామని తెలియజేశారు. తమ ప్రభుత్వం వచ్చాక.. ధరణిలో ఉన్న అనేక సిక్రెట్ లాకర్లను ఓపెన్ చేశామని, కొన్ని దశాబ్దాల నుంచి ఉన్న సమస్యలను భూభారతి ద్వారా పరిష్కరించామని అన్నారు. భూభారతిలో చెప్పిన విధంగా భూధార్ కార్డులు సిద్ధం చేశామని, స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత భూధార్ కార్డులు పంపిణీ చేస్తామని శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఐదు రెవెన్యూ గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్నామని, అభద్రతతో ఉన్న రైతులకు భూభారతి ద్వారా భద్రత కల్పిస్తున్నామని చెప్పారు. మొదటి విడతలో 3,490 మందిని సర్వేయర్లుగా నియమించామని, రెండో విడతలో 2,500 మందిని సర్వేయర్లను నియమించనున్నామని అన్నారు. మొదటి విడతలో సర్వేల కోసం 400 రోవర్లను కొన్నామని, ఆలస్యమైనా భూభారతి వ్యవస్థను మరింత పటిష్టంగా రూపొందిస్తామని శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

# నగరనిజం

# జిల్లా అనుబంధం

## టి ఎన్ జి ఓ సంఘానికి కేటాయించిన భూమి లో కొందరు అక్రమంగా కబ్జాకు యత్నం

- తెలంగాణ పరిశ్రమల మౌలిక సదుపాయాల కల్పన చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి కి వినతి



సంగారెడ్డి డిసెంబర్ 3 (నగరనిజం న్యూస్ )సంగారెడ్డి కలెక్టరేట్ లో తెలంగాణ పరిశ్రమల మౌలిక సదుపాయాల కల్పన చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డిని కలసిన టి ఎన్ జి ఓ జిల్లా కమిటీ మరియు సభ్యులు వారి సమస్యలను వివరించడం జరిగింది వారి సంఘానికి కేటాయించిన భూమి లో కొందరు అక్రమంగా కబ్జాకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు తమ సంఘానికి కేటాయించిన స్థలంలో సంఘం భవనం కట్టుకోవడానికి హ్ ఎం డి ఏ ద్వారా అనుమతి కూడా ఇవ్వడం జరిగింది అన్నారు భావన నిర్మాణానికి తమకు సహకరించాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా అదేక్షులు జవీద్ సభ్యులు శ్రీకాంత్ కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్ తదితరులు పాల్గొన్నారుద.

## వర్షిత వర్ష ఆత్మహత్య ఘటనపై తెలంగాణ రాష్ట్ర మహిళా కమీషన్ సుమోటో కేసు



హైదరాబాద్ డిసెంబర్ 3 (నగరనిజం న్యూస్ )బాచుపల్లి లోని శ్రీ చైతన్య కాలేజ్‌లో ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ విద్యార్థిని వర్షిత వర్ష ఆత్మహత్య ఘటనపై తెలంగాణ రాష్ట్ర మహిళా కమీషన్ సుమోటో కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించింది. ఈ నేపథ్యంలో కమిషన్, విద్యార్థుల సంక్షేమం, మానసిక ఒత్తిడి, పర్యవేక్షణ వ్యవస్థ, భద్రతా చర్యలు వంటి అంశాలలో నిర్లక్ష్యం కొనసాగుతున్నట్లు వివిధ స్థాయిలలో అందిన ఫిర్యాదులు మరియు గతంలో కమిషన్ ఛైర్‌పర్సన్ నిర్వహించిన తనిఖీల తరువాత కూడా పరిస్థితులు మెరుగుపడలేదని గమనించింది.ఈ నేపథ్యంలో కమీషన్ , శ్రీ చైతన్య కళాశాలల ఛైర్‌పర్సన్ ని డిసెంబర్ 10 వ తారీఖున వ్యక్తిగతంగా హాజరు కావాల్సినదిగా,నోటీసు జారీ చేయడం జరిగింది. వర్షిత ఘటనకు సంబంధించిన పరిస్థితులు, కాలేజ్ తీసుకున్న చర్యలు, గత తనిఖీల తర్వాత కూడా కొనసాగుతున్న సమస్యలు, కమిషన్ సూచనల అమలు స్థితి మరియు విద్యార్థుల భద్రతమానసిక సంక్షేమం కోసం ప్రస్తుతం అమలు చేస్తున్న చర్యలపై వివరమైన నివేదికతో హాజరు కావాలని కమిషన్ ఆదేశించింది.

## జన్మదిన వేడుకల్లో యం రాజేష్ గౌడ్‌కు ఘన సన్మానించిన మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్




షాద్ నగర్, 3 డిసెంబర్ (నగర నిజం) :నందిగామ మండలంలోని చేగూర్ గ్రామంలో రేషన్ డీలర్ ఎం. శ్రీనివాస్ గౌడ్ కుమారుడు రాజేష్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో యం రాజేష్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా పూలమాలలతో, శాలువాతో ఘనంగా సన్మానించారు.జన్మదినోత్సవ వేడుకలకు హాజరైన గ్రామస్థులు, స్నేహితులు రాజేష్ గౌడ్‌కు ఆశీర్వాదాలు అందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సురేష్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు ఎం యాదగిరి గౌడ్ ఎం భాస్కర్ గౌడ్, రవితేజ, మరియు ఏం నిరంజన్ గౌడ్, సుధాకర్, ప్రణవ్ గౌడ్, పవన్, పలువురు స్థానిక నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ తెలంగాణ ఇస్తేనే.. నీకొక పొలిటికల్ పర్సనాలిటీ వచ్చింది కేటీఆర్

• నిప్పులు చెరిగిన పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గ రెడ్డి



హైదరాబాద్ డిసెంబర్ 3 (నగరనిజం న్యూస్ )బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గ రెడ్డి నిప్పులు చెరిగారు. తెలంగాణ ఇచ్చిన రాహుల్ గాంధీ గురించి తప్పుగా మాట్లాడకురాహుల్ గాంధీ గురించి కేటీఆర్ నువ్వు మాట్లాడటం ఆపకపోతే.. తీవ్ర పరిణామాలు ఎదురుకోవలసి వస్తుందని జగ్గ రెడ్డి హెచ్చరించారు.రాష్ట్ర విభజన కాంగ్రెస్ కి నష్టం అని నేను చెప్పినా... నష్టం జరిగినా తెలంగాణ ఇవ్వాలని డిసైడ్ అయ్యాం అని చెప్పాడు రాహుల్ గాంధీనేను ..సోనియా గాంధీ డిసైడ్ అయ్యాం.. తెలంగాణ ప్రజల చిరకాల కోరిక నెరవేర్చాలని రాహుల్ గాంధీ చెప్పారురాజకీయంగా కాంగ్రెస్ పార్టీకి నష్టం జరిగినా.. తెలంగాణ ఇస్తున్నాంతెలంగాణ ను రాజకీయ కోణంలో చూడటం లేదన్నారు రాహుల్ గాంధీఅది.. రాహుల్ గాంధీకి ఉన్న విజన్విజన్ తో కూడుకున్న. నాయకుడు అంటే రాహుల్ గాంధీ విజన్ ఉన్న నాయకుడు రాహుల్ గాంధీపద్నాలుగేండ్ల కిత్రం తెలంగాణ రాష్ట్రం ఇచ్చి తెలంగాణ యువకులు..ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన రాహుల్ గాంధీ.. విజన్ లేదని విమర్శిస్తవా..?నీకంటూ రాజకీయ విలువలు ఉన్నాయా..?కేటీఆర్ కొంత పద్ధతి లో ఉంటాడు అనుకున్నా... కానీ నోటికి ఏది వస్తె అదే మాట్లాడతావు అని ఇవాళ కనపడిందినేను చట్టసభలకు వచ్చాను అంటే కేసీఆర్ వల్లనేనాకు రాజకీయ విలువలు ఉన్నాయి కాబట్టే గాంధీ భవన్ వేదికగా నేను ఈ విషయం చెప్తున్ననీకు రాజకీయ విలువలు ఉంటే..తెలంగాణ ఇచ్చిన రాహుల్ గాంధీ గురించి తప్పుగా మాట్లాడకు రాహుల్ గాంధీ గురించి కేటీఆర్ నువ్వు మాట్లాడటం ఆపకపోతే.. నేను కేసీఆర్ గురించి మాట్లాడతా కెసిఆర్ గురించి అనేక విషయాలు బయట మాట్లాడాల్సి వస్తదిరాష్ట్రం ఇచ్చిన రోజు పూల వర్షం కురుస్తుంది రాజకీయంగా నష్టం జరుగుతుంది అని నేను రాహుల్ గాంధీతో అన్నప్పుడుఫరవాలేదు...రాజకీయంగా నష్టం జరుగుతుంది అని అన్నారు. నాకు సోనియా గాంధీకి తెలుసుఅయినా ఇచ్చిన మాట..ప్రజల ఆకాంక్షల కోసం తెలంగాణ ఇస్తున్నాం అని రాహుల్ గాంధీ అన్న మాటలకు నేను... జెట్టి కుసుమ కుమార్ సాక్ష్యం. అది రాహుల్ గాంధీకి ఉన్న విజన్ ...కమిట్మెంట్. రాహుల్ గాంధీకి దేశ భవిష్యత్ పై విజన్ లేదు అని కేటీఆర్ అంటున్నాడు. కేటీఆర్ వయసుకు మించి మాటలు మాట్లాడుతున్నాడురాహుల్ గాంధీ నీ విమర్శించే పర్సనాలిటీ కేటీఆర్ ది కాదు . కేటీఆర్..నువ్వు మాజీ సీఎం కేసీఆర్ కొడుకువిరాజకీయ పోరాటంలో మీరు బెనిఫిట్ పొందారు కానీ...త్యాగాలు చేసిన కుటుంబం కాదు . రాహుల్ గాంధీ కుటుంబం .. ఆస్తులు...ప్రాణ త్యాగాలు చేసింది . మీకు..రాహుల్ గాంధీ కుటుంబానికి ఉన్న తేడా తెలుసుకో. రాహుల్ గాంధీని ప్రశ్నించే నైతిక హక్కు కేటీఆర్ కి లేదు. రాహుల్ గాంధీ ఎంత గొప్పోడో చెప్తా. తెలంగాణ విభజన చేయొద్దు అని రాహుల్ గాంధీకి చెప్పిన . మా ప్రజలు అమాయకులు . ఏపీ లీడర్స్ రాజకీయంగా చనిపోతారు అని చెప్పిన . పార్టీ ఔట్ అవుతుంది అని రాహుల్ గాంధీకి చెప్పిన . మీరు తెలంగాణ ఇస్తే అధికారం ఇవ్వరు ప్రజలు అని చెప్పిన . పూలు వేస్తారు కానీ పవర్ రాదని చెప్పిన. నువ్వు సీఎం కొడుకువు అయ్యావు అంటే..రాహుల్ గాంధీ బిక్ష . కేసీఆర్ తెలంగాణ కి సీఎం అయ్యాడు అంటే.. రాహుల్ గాంధీ బిక్ష అన్నారు.. ప్రజలు ఎవరైనా సాయం చేస్తే... గుర్తు పెట్టుకుంటారు. తెలంగాణ లో అధికారం రాదు.. ఏపీ లో పార్టీ చనిపోతుంది అంటే కూడా రాహుల్ గాంధీ... తెలంగాణ నిర్ణయం జరిగిపోయింది అని స్పష్టం చేశారు. మేము రాజకీయంగా ఆలోచన చేయడం లేదు. యువత ఆత్మహత్య లు జరుగుతున్నాయి. ప్రజల కోసం నిర్ణయం తీసుకున్నాం... రాజకీయంగా ఏమవుతుంది అని మేం చూడటం లేదు అని రాహుల్ గాంధీ చెప్పాడుకేటీఆర్... నువ్వు లీడర్ ఐతే.. విలువలతో కూడిన రాజకీయ నాయకుడివి ఐతే..మల్లొక్క సారి రాహుల్ గాంధీ గురించి మాట్లాడకు. రాజకీయాలు ..పవర్ అవసరమే కానీ . మాట విలువ ఉండాలి విలువతో కూడిన రాజకీయం ఉండాలి కేటీఆర్..కొంత పద్ధతి తో ఉంటాడు అనుకున్నకానీ రాహుల్ గాంధీ గురించి మాట్లాడేటప్పుడు ఆచి తూచి మాట్లాడాలిబీజేపీ లో రాజకీయంగా ఎదగకుండా చేస్తున్న సమయంలో కేసీఆర్ పిలిచి నన్ను చట్టసభలకు పంపాడు. కేసీఆర్ ఇచ్చిన బి ఫార్మ్ తో సంగారెడ్డి కి ఎంఎల్ఏ అయిన రాజకీయంగా సక్సెస్ కోసం టిఆర్ఎస్ లో చేరిన నాకు విలువలు ఉన్నాయి కాబట్టి కేసీఆర్ తోనే సభలోకి వచ్చిన అని చెప్తున్న కేటీఆర్ నువ్వు పద్ధతిగా ఉండు రాహుల్ గాంధీ..రాహుల్ గాంధీనే. కేటీఆర్.. మీ ఇంట్లో ఏం జరుగుతుంది . రాహుల్ గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే . మీ ఇంట్లో పవర్ కొట్లాట.. పైసల కొట్లాట జరిగేది కాదు. మీ కుటుంబం అంత సోనియా గాంధీ ఇంటికి వెళ్ళింది మర్చిపోయావాకేటీఆర్ ... విలువలతో కూడిన రాజకీయం చెయ్యిరాహుల్ గాంధీ దాకా ఎందుకు పోతున్నావురాహుల్ గాంధీ గురించి మాట్లాడితే... కేటీఆర్ ను వదిలేసేది లేదు అని హెచ్చరుంచారు.

# జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు ముమ్మరంగా కొనసాగించాలని, రైతుల నుండి వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు.



వనపర్తి జిల్లా: నగర నిజం డిసెంబర్ 3 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజ్ )బుధవారం నాడు అదనపు కలెక్టర్ రెవెన్యూ వనపర్తి, పెబ్బేరు మండలాల్లో విస్తృతంగా పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, గోదాములను తనిఖీ చేశారు. ముందుగా వనపర్తి మండలంలోని నాచహళ్లి ఐకేపీ (ఐకెపి) కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. అక్కడ జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి రైతులతో ఆయన మాట్లాడారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చే ముందు తాలు, పొల్లు లేకుండా శుభ్రం చేసుకుని తీసుకురావాలని రైతులకు సూచించారు. అనంతరం సెంటర్ ఇన్చార్జితో మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రంలో అన్ని రకాల రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, తేమ శాతాన్ని ఖచ్చితంగా సరిచూసిన తర్వాతే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. అనంతరం పెబ్బేరు మండలం రంగాపూర్ గ్రామానికి వెళ్ళిన అదనపు కలెక్టర్, అక్కడ ఏఈఓ జారీ చేస్తున్న టోకెన్లను పరిశీలించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, సీరియల్ పద్ధతిలో వరుస క్రమంలో టోకెన్లు జారీ చేయాలని ఏఈఓను ఆదేశించారు. ఆ తరువాత పెబ్బేరు మండలంలోని సూగురు గ్రామంలోని ఎస్.డబ్ల్యూ.సి (ఎస్ డబ్ల్యూ సి ) గోదామును సందర్శించి, అక్కడ డెలివరీ అవుతున్న సీఎంఆర్ బియ్యం నాణ్యతను పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేని బియ్యం వస్తే వెంటనే తిరస్కరించాలని, వాటిని సంబంధిత మిల్లుకు వెనక్కి పంపాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. చివరగా పెబ్బేరు మండలంలోని సత్యసాయి ఇండస్ట్రీస్ రైస్ మిల్లును అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. మిల్లు యజమానితో మాట్లాడి, యాసంగి 2024-25 సీజన్ కు సంబంధించిన సీఎంఆర్ (సి ఎం ఆర్) డెలివరీలను ఎటువంటి జాప్యం లేకుండా, త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, మిల్లర్లు కూడా ప్రభుత్వ నిబంధనల ప్రకారం వ్యవహరించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ జగన్, పెబ్బేరు తహసీల్దార్ మురళి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సచిన్ సావంత్‌ను ప్రజాభవన్‌లో కలిసిన శ్రీ బండి రమేష్



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 3 (నగర నిజం ప్రతినిధి ):హైదరాబాద్, బుధవారం: ఏఐసీసీ కార్యదర్శి శ్రీ సచిన్ సావంత్ గారిని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ శ్రీ బండి రమేష్ ప్రజాభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సన్మానించారు.తరువాత ఇద్దరు నేతలు రాష్ట్రంలో పార్టీ విస్తరణ, బలోపేతం మరియు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధానాలపై సవివరంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకుడు శ్రీ సూరజ్ తివారి గారు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర కార్యాలయంలో దివ్యాంగులకు బ్లాంకెట్ లను పంపిణీ



హైదరాబాద్ డిసెంబర్ 3 (నగరనిజం న్యూస్ )బీబిజెపి రాష్ట్ర కార్యాలయంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా దివ్యాంగులకు బ్లాంకెట్ లను పంపిణీ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్ గౌతమ్ రావు దివ్యాంగుల సెల్ కన్వీనర్ కొల్లి నాగేశ్వరరావు వికలాంగుల సెల్ మాజీ కన్వీనర్ శ్రీశైలం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్ బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జి ఆనంద్ గౌడ్ బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రవి నాయక్ మరియు జిల్లా ఇంచార్జ్ వీరెల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# పార్టీ నాయకులు ప్రజలకు చేరువ కావాలని సూచించిన బండి రమేష్





కుత్బుల్లాపూర్ డిసెంబర్ 3 నగర్ (నిజాం ప్రతినిధి ): ప్రజా సమస్యల పట్ల అవగాహన కలిగి వాటి పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సూచించారు.కూకట్పల్లి పార్టీ కార్యాలయం హేమ దుర్గా భవన్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు తూము సంతోష్, సయ్యద్ అయాన్ పుట్టినరోజు సందర్భంగా రమేష్ కేక్ కట్ చేసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తలు ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తే కాంగ్రెస్ పార్టీపై ప్రజల విశ్వాసం మరింత బలపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మూడవ విడత నామినేషన్ల పరిశీలన తగ్గిన జాగ్రత్తలు తీసుకోవాలని

• వివిధ మండలాలు సందర్శించి అధికారులకు సూచించారు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





వనపర్తిజిల్లా: నగర నిజం డిసెంబర్ 3(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజ్)గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ వేయడానికి వచ్చిన అభ్యర్థులు కావలసిన ధ్రువపత్రాలు అన్ని ఇచ్చారో లేదో సక్రమంగా చూసుకోవాలని రిటర్నింగ్ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు.బుధవారం నాడు మూడో దశ గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా పెబ్బేరు, శ్రీరంగాపూర్, వీపన గండ్ల, చిన్నంబావి, పాన్గల్ మండలాల్లో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం అయింది. ఈ నేపథ్యంలో కలెక్టర్ పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో, శ్రీరంగాపురం మండలం కంబాలపురం గ్రామపంచాయతీ కార్యాలయం, శ్రీరంగాపురం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ వేయడానికి వచ్చిన అభ్యర్థులు కావలసిన ధ్రువపత్రాలు అన్ని ఇచ్చారో లేదో సక్రమంగా చూసుకోవాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. సర్పంచ్ గాని, వార్డు మెంబర్ గానీ పోటీ చేయు అభ్యర్థికి ప్రతిపాదించే వ్యక్తి ఏ కులం వారైనా అయ్యుండొచ్చని అందులో సందేహం అవసరం లేదని సూచించారు.దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో ఓటర్ జాబితాను ప్రదర్శించాలని సూచించారు. అన్ని నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో ఫారం 1 ప్రచురణ చేశారా లేదా అని కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రతిరోజు నామినేషన్లను స్వీకరించిన అనంతరం సాయంత్రం టీ పోల్ యాప్ లో అప్డేట్ చేయాలని సూచించారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థితో పాటు ఒక ప్రపోజర్, మరొకరు లేదా ఇద్దరు మాత్రమే రిటర్నింగ్ అధికారి గదిలోకి అనుమతించాలని సూచించారు.ఆయా మండలాలు తహసిల్దార్లు, ఎంపీడీవోలు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# టాలీవుడ్ జర్నలిస్టు రఘుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన షేక్ ముక్తార్ అహ్మద్



ఖైరతాబాద్, డిసెంబర్3( నగర్ నిజాం ప్రతినిధి ): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు షేక్ ముక్తార్ అహ్మద్ ప్రముఖ జర్నలిస్టు, టోలివెలుగు ఛానల్ సీఎస్ఓ రఘును కలిసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు టీజేఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సయ్యద్ ముజాహిద్ భాయ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జనాబ్ కమర్ భాయ్ (జూబ్లీహిల్స్), డాక్టర్ జమీర్ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంలో మీడియా, సమాజంలో మైనారిటీ సాధికారత కోసం లిబరల్ మరియు ప్రోగ్రెసివ్ వాయిస్‌ల అవసరంపై స్ఫూర్తిదాయక చర్చ జరిగింది. ముక్తార్ అహ్మద్ మాట్లాడుతూ, సామాజిక న్యాయం కోసం నిస్వార్థంగా, నిష్పక్షపాతంగా పోరాడుతున్న జర్నలిస్టులు సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు.రాష్ట్రంలోని సామాజిక-రాజకీయ సమస్యలపై రఘు చూపుతున్న ధైర్యవంతమైన వైఖరిని, వెనుకబడిన వర్గాల తరఫున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్న ఆయన పాత్రను ప్రశంసించారు. ప్రజల పక్షాన విధానాలు తీసుకురావడంలో ఆయన జర్నలిజం కీలక పాత్ర పోషిస్తోందని అభినందించారు.

# బాలానగర్ 120వ డివిజన్ మహిళా మోర్చా కొత్త టీమ్




కుత్బుల్లాపూర్,డిసెంబర్ 3 (నగర నిజం ప్రతినిధి ):బాలానగర్ 120వ డివిజన్ భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా కొత్తగా నియామితులైన టీమ్ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు.మహిళా మోర్చా జనరల్ సెక్రటరీగా కేంసారం రూప, మెయిన్ బాడీ సెక్రటరీగా వారణాసి సునీత, ఎస్ఇ మోర్చా జనరల్ సెక్రటరీగా కంబ్లీ సుజాత నియమితులయ్యారు.ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ నాయకత్వానికి కొత్త టీమ్ ధన్యవాదాలు తెలిపింది.భారతీయ జనతా పార్టీని ముందుకు తీసుకెళ్లేందుకు, పార్టీ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని మహిళా మోర్చా సభ్యులు తెలిపారు.

# అయ్యప్ప స్వామి పడిపూజ అన్నప్రసాదం నిర్వహించిన వ్యాపారవేత్త స్వరత్వం రెడ్డి



షాద్ నగర్, 3 డిసెంబర్ (నగర నిజం) :నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త స్వరత్వం రెడ్డి నివాసంలో అయ్యప్ప స్వామి పడిపూజ భక్తి భావంతో ఘనంగా నిర్వహించారు. మల్లేష్ గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజ కార్యక్రమానికి గ్రామస్థులు, అయ్యప్ప భక్తులు భారీ సంఖ్యలో హాజరై స్వామి దర్శనం పొందారు.పూజ అనంతరం స్వరత్వం రెడ్డి ప్రత్యేకంగా అన్నప్రసాద వితరణ నిర్వహించారు. అయ్యప్ప మాల ధారణ చేసిన భక్తులకు సేవ చేయడం పట్ల ఎంతో ఆనందంగా ఉంటుందని, ప్రతి సంవత్సరం మరింత భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన చెప్పారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు వడ్ల శ్రీనివాస్ చారి, బంటారం ప్రదీప్ గౌడ్, బంటారం శ్రీకాంత్ గౌడ్, పబ్బే శేఖర్, రవీందర్ నాయక్‌తో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

నగరనిజం

4గురువారండిసెంబర్,2025

# హయత్ నగర్ లో 9కాలనీ ల నూతన జేపీసీ ఏర్పాటు



హయత్ నగర్ , డిసెంబర్ 3 నగర నిజం): ఆన్మగల్ హయత్ నగర్, ఇంజాపూర్ రోడ్ లో ఉన్న 9కాలనీ లు, 1.శివాజీ కాలనీ, 2.బృందావన్ హెూమ్స్, 3.శ్రీదుర్గా నగర్ కాలనీ, 4.బ్లూసమ్ సిటీ, 5.శ్రీ లక్ష్మీ గణపతి కాలనీ, 6.లక్ష్మీ ప్రియ కాలనీ, 7.మిథిలా నగర్ కాలనీ, 8.వెంకటేశ్వర నగర్ కాలనీ,9.గరుడ నగర్ కాలనీ ల ఆధ్వర్యంలో నూతన జేపీసీ కమిటీ ఏర్పాటు చేశారు. నూతన జేపీసీ ప్రెసిడెంట్ గా బోడ యాదగిరి గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జనరల్ సెక్రెటరీ సట్టు నాగయ్య, ట్రెజరర్ దాసోజు హరికృష్ణ, వైస్ ప్రెసిడెంట్స్ శ్రీనివాస్ గౌడ్, వరకాంతం నర్సింహా రెడ్డి, జాయింట్ సెక్రెటరీ వంగాల అచ్చిరెడ్డి, కల్చరల్ సెక్రెటరీ కే.జయకృష్ణ, కమిటీ అడ్వైజర్ పిసరి శ్రీకాంత్ రెడ్డి. ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో తొమ్మిది కాలనీల అధ్యక్షులు కమిటీ సభ్యులు కాలనీవాసులు హాజరయ్యారు.

# మంగోల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కరుణాకర్

- గ్రామాభివృద్ధి మా లక్ష్యం దమ్మక్కపల్లి కరుణాకర్



కుకునూరు పల్లి మండలం, డిసెంబర్, 3,(నగర నిజం): మంగోల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బుదవారం నామినేషన్ దాఖలు చేసిన దమ్మక్కపల్లి కరుణాకర్,ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అంబేద్కర్, తెలంగాణ తల్లి విగ్రహాలకు పూల మాలలు వేసి గ్రామంలో బారీ ర్యాలీ తో గ్రామ పంచాయతీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసిన కరుణాకర్.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని గ్రామస్తులు నన్ను ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు నాకు వేసి గెలిపిస్తారని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యేళ్ళు శ్రీనివాస్ రెడ్డి, నరసింహ చారి, శ్రీనివాస్ గౌడ్,మహేందర్,యాదగిరి,బాబు, నర్సింలు, ముదిరాజ్ సంఘం నాయకులు,మహిళలు,యువకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# రాయికల్ పట్టణంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ప్రపంచ దివ్యంగుల దినోత్సవం .



రాయికల్ డిసెంబర్ 03(నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా భవిత కేంద్రం ఆధ్వర్యంలో దివ్యాంగ పిల్లలకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా రాయికల్ ఎంఈఓ శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ.... దివ్యాంగులను వారికి ఇష్టమైన రంగంలో రాణించేలా ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నరసయ్య , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జిల్లాలో వారంలో రెండు రోజులు ‘ప్రజావాణి’ కార్యక్రమం ఏర్పాటు

- ఎస్పీ స్నేహ మెహ్రా



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3 నగర నిజం : వికారాబాద్ జిల్లా ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే వారంలో అన్ని రోజులలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ని కలవవచ్చు, ఫిర్యాదు చేయవచ్చు. పెండింగ్‌లో ఉన్న మరియు అడ్వర్స్ పిటిషన్లను పరిష్కరించడంపై జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా దృష్టి సారించినారు. కావున పెండింగ్, అడ్వర్స్ ఫిర్యాదుదారులు ప్రత్యేకంగా కలవడానికి, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా వారానికి రెండు రోజులు అనగా, ప్రతి మంగళవారం, గురువారం ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు “ప్రజావాణి” కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ రెండు రోజుల్లో పెండింగ్, అడ్వర్స్, ఇతర ఏమైనా ఫిర్యాదులు ఉన్న, ఫిర్యాదుదారులు తమ సమస్యలను నేరుగా ఎస్పీ దృష్టికి తీసుకురావచ్చు అని జిల్లా ఎస్పీ ప్రకటించారు.ఈ అద్భుత అవకాశాన్ని వికారాబాద్ జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఎలాంటి సంకోచం లేకుండా, ధైర్యంగా తమ సమస్యలను విన్నవించుకోవాలని ఎస్పీ కోరారు.

# ఉదండాపూర్‌లో బిఆర్ఎస్ పార్టీ ఖాళీ 150 మందితో భారీగా కాంగ్రెస్‌లోకి చేరికలు

- ఇంటికి అండగా
- ప్రజా విశ్వాసమే కాంగ్రెస్ బలం
- ఆహ్వానించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



జడ్చర్ల నగర నిజం:డిసెంబర్ 03,జడ్చర్ల నియోజకవర్గం, బుధవారం నాడు ఉదండాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి సమక్షంలో ఉదండాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ వెంకటయ్య , సీనియర్ నాయకుడు ఐలప్ప తో పాటు సుమారు 150 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి నూతన సభ్యులను ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ ,గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకెళ్తోందని తెలిపారు.

# ఎమ్మెల్యేను కలిసిన నూతన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు



జగిత్యాల్ డిసెంబర్ 03 (నగర నిజం) నూతన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన గాజంగి నందయ్య బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నందయ్యను శాలువా కప్పి సన్మానించారు. జగిత్యాల నియోజకవర్గం లో సర్పంచ్ ఎన్నికలలో మెజారిటీ గ్రామపంచాయతీలలో ఏకగ్రీవ ఎన్నిక జరిగేలా అభ్యర్థులను ప్రోత్సహించాలని నిర్ణయించారు.

# గుండ్ల కోసమే వృద్ధురాలి హత్య

- నిందితులను గుర్తించిన పోలీసులు
- ప్రణాళిక ప్రకారమే వృద్ధురాలి హత్య
- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా




వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3 నగర నిజం : గుండ్ల కోసమే వృద్ధురాలిని హత్య చేసిన నిందితులు. ఎట్టికెలకు నిందితులను గుర్తించిన పోలీసులు. హత్యకు సంబంధించిన వివరాలు బుధవారం నాడు మీడియా సమావేశం వెల్లడించిన జిల్లాఎస్పీ. కేసు యొక్క ముఖ్య వివరాలు ఏమనగా! తేదీ 18/ 11/ 2025 నాడు చెన్ గోముల్ గ్రామానికి చెందిన బేగరి రాములమ్మ భర్త రామయ్య వయసు 80 సంవత్సరాలు గల వ్యక్తి తప్పిపోయిన విషయంలో చెన్ గోముల్ పోలీస్ స్టేషన్ నందు తేదీ 21.11.25 నాడు తప్పిపోయిన బేగరి రాములమ్మ కొడుకు బేగరి నరసింహులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడమైనది. అయితే తేదీ 24.11 2025 నాడు సమయం మధ్యాహ్నం రెండున్నర గంటలకు చెన్ గోముల్ గ్రామంలోని జలీల్ మియా తండ్రి కాసిం సాబ్ యొక్క పాడుబడ్డ ఇంటిలో నుండి కుళ్ళిన వాసన రాగ ఇంటి పక్కల ఉన్న వ్యక్తి వాసన గమనించి అనుమానంతో బేగరి నరసింహులు కు తెలుపగా అతడు మరియు అతని కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా ఇంటిలోపల వెనక భాగంలోని పెరడులో ఒక గోనెసంచి మూట కట్టి ఉన్నది. అట్టి మూట విప్పి చూడగా అమూటలో తప్పిపోయిన వ్యక్తి రాములమ్మ యొక్క శవం కుళ్ళిన స్థితిలో ఉన్నది. ఆమె మెడలో బంగారు గుండ్లు చేతికి వెండి గాజులు కనిపించలేదు. అట్టి రాములమ్మమరణం పై అనుమానంతో ఇట్టి కేసులో దర్యాప్తు చేయడం జరిగింది. ఇట్టి దర్యాప్తులో భాగంగ అనుమానితుల సీడీర్స్ ఎనాలిసిస్ మరియు సీసీటీవీఎస్ ఫుటేజ్ చెక్ చేయగా, అనుమానితుడైన బెలకాటూరి నరేష్ అనే వ్యక్తిని విచారించగా తాను, మెహర్ మరియు భూతుల్ కలిసి మృతురాలి హత్య చేసి ఆమె దగ్గర ఉన్న బంగారు గుండ్లు మరియు 6 వెండి గాజులు కాజేయాలనే ఉద్దేశ్యం తో ముందుగా వేసిన పథకం ప్రకారం తేదీ: 18.11.2025 నాడు మధ్యాహ్నం 1230 గంటలకు మృతురాలు మెహర్ ఇంటికి రాగా, అప్పుడు మెహర్ నరేష్ కు ఫోన్ చేసి రమ్మని చెప్పగా నరేష్ వాళ్ళ ఇంటికి రాగా అక్కడ ముగ్గురు కలిసి మృతురాలినీ గొంతు పిసికి చంపి ఆమె దగ్గర ఉన్న బంగారు గుండ్ల దండ, ఆరు వెండి గాజులు మరియు ముక్కు పుడుకలను తీసుకొని, అక్కడే ఉన్న గోనె సంచిలో శవాన్ని ఉంచి, అదే రోజు రాత్రి సమయం లో అదే ఊరిలో ఉన్న పాడు బడ్డ జలీల్ ఖాన్ ఇంట్లో పడేసినారని తన నేరాన్ని ఒప్పుకున్నాడు. అక్కడ పడిపోయిన ఆమె యొక్క ఆకుపోకలు వేసుకొనే సంచి మరియు వాటిలోని వస్తువులను ఇంటి పైన పడవేసినాడు. మరియు అట్టి ఆకూపోకల సంచిని కాల్చివేసినారు. నేరస్తుల నుండి అట్టి బంగారు గుండ్లు, వెండి గాజులు, సున్నం డబ్బా, జర్దా మరియు పోకల డబ్బా, రెండు తాళం చెవిలు మరియు మృతురాలి ఆకూపోకల సంచిని కాల్చిన ముక్కలు స్వాధీనపరుచోవడం జరిగింది. మరియు నిందితులను రిమాండ్ కు పంపించడం జరిగిందని పోలీసులు తెలియజేశారు.

# బూతు మాటలు భరించలేక బండరాయితో హత్య చేశారు

- సిద్ధాంతిలో వృద్ధుడి హత్య కేసును ఛేదించిన ఆర్జీఐఏ పోలీసులు
- నిందితులు అబ్దుల్ జావేద్, జేసీఎల్ అరెస్ట్
- నిందితుల్లో ఒకరు పైలర్ బాలుడు
- మీడియాకు వివరాలు వెల్లడించిన సీఐ బాలరాజు






రాజేంద్రనగర్,డిసెంబర్ 3(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సిద్ధాంతిలో రెండు రోజుల క్రితం జరిగిన వృద్ధుడి హత్య కేసును చేదించారు ఆర్జీఐఏ పోలీసులు. వృద్ధుడిని కిరాతకంగా హత్య చేసిన ఓ మైనర్ బాలుడు సహా ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. వృద్ధుడు బూతు మాటలతో దూషించడం వల్లనే నిందితులు ఈ కిరాతకానికి ఒడిగట్టినట్లు పోలీసులు తేల్చారు. సీఐ బాలరాజు కథనం ప్రకారం ఈ దారుణ హత్యకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సిద్ధాంతి గ్రామానికి చెందిన సౌడయ్య (65) భారతమ్మ దంపతులు పిల్లలు లేకపోవడంతో ఇద్దరు కలిసి జీవిస్తున్నారు. అయితే రెండు రోజుల క్రితం భర్తతో గొడవపడ్డ భారతమ్మ ఇంటి నుంచి వెళ్లిపోయింది. అయితే అదే రోజు రాత్రి తిరిగి ఇంటికి చేరుకున్న భారతమ్మ తన భర్త సౌడయ్య రక్తపు మడుగులో పడి ఉండడాన్ని చూసి ఇరుగుపొరుగు వారికి సమాచారం అందించింది. గుర్తుతెలియని వ్యక్తులు సౌడయ్య తలపై బండ రాయితో బాది కిరాతకంగా హత్య చేసినట్లు తెలుస్తోంది.అయితే సౌడయ్య కాలుజారి కింద పడడం వల్ల చనిపోయి ఉంటారని అందరూ భావించారు. ఈ మేరకు సౌడయ్యది సహజ మరణం అని భావించి కుటుంబ సభ్యులందరూ ఆయన అంత్యక్రియల కోసం ఏర్పాట్లు చేశారు. ఈ తరుణంలో అంత్యక్రియలకు హాజరైన బంధువులు మృతుడు సౌడయ్య ఒంటిపై పలుచోట్ల తీవ్రంగా గాయాలు ఉండడానికి గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సిఐ బాలరాజు ఆధ్వర్యంలో రంగంలోకి దిగిన పోలీసులు.... మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని లోతుగా దర్యాప్తు చేపట్టారు. దీంతో పోలీసుల విచారణలో సౌడయ్య మరణం మరో మలుపు తిరిగింది. హత్య జరిగిన 24 గంటలు గడవక ముందే పోలీసులు నిందితుల ఆట కట్టించారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధి లోని సిద్ధాంతి బస్తీకి చెందిన అబ్దుల్ జావేద్ (35) తో పాటు జేసీఎల్ (14) బాలుడు ఈ ఘాతుకానికి ఒడిగట్టినట్లుగా పోలీసులు నిర్ధారించారు.హతుడు సౌడయ్య తరచూ ఇరుగుపొరుగు వారితో గొడవలు పడుతుండడం, బూతు మాటలతో మనసు నొప్పించడంతో భరించలేక నిందితులు ఈ ఘాతుకానికి ఒడిగట్టినట్లుగా పోలీసులు నిర్ధారించారు. ఈ నేపథ్యంలో నిందితులు అబ్దుల్ జావేద్ తో పాటు మైనర్ బాలుడు జెసిఎల్ (14) ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ బాలరాజు బుధవారం సాయంత్రం తెలిపారు.

# సైబర్ నేరాల పై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

- ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ అనే ప్రత్యేక కార్యక్రమం
- సైబర్ మోసాలకు గురికామని ప్రతిజ్ఞ చేసిన విద్యార్థులు
- సైబర్ క్రైమ్ జరిగితే వెంటనే గోల్డెన్ హావర్ లో కాల్ చేయాలి
- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా





వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3 నగర నిజం:తెలంగాణ డీజీపీ ఆదేశాల మేరకు, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగం తరపున సైబర్ నేరాల నివారణ మరియు అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా, బుధవారం నాడు వికారాబాద్ పట్టణంలోని విశ్వభారతి కళాశాలలో “ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్” అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిటిసి డిఎస్పి శ్రీనివాస్ మరియు వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి లతో పాటు వికారాబాద్ ఎస్.హెచ్.ఓ. భీమ్ కుమార్ హాజరయ్యారు.ఇట్టి కార్యక్రమం లో పాల్గొన్న అధికారులు కళాశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు ఏ విధంగా కొత్త పద్ధతుల్లో లింకులు, సందేశాలు, నకిలీ మెయిల్స్ పంపి మోసాలకు పాల్పడుతున్నారో సవివరంగా తెలియజేశారు. ముఖ్యంగా, మోసం జరిగిన వెంటనే అప్రమత్తమై నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1930కు కాల్ చేయడం యొక్క ప్రాముఖ్యత, తద్వారా నిధులను నిలిపివేసేందుకు ఉపకరించే గోల్డెన్ అవర్ మరియు పి.ఓ.హెచ్ గురించి వివరించారు. ఈ అవగాహన కార్యక్రమం ముగింపులో, సైబర్ నేరాలపై ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటామని, ఎటువంటి మోసాలకు గురికాబోమని విద్యార్థులు మరియు కళాశాల సిబ్బందితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఇతర సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు.

# ఎర్రవల్లి గ్రామ సర్పంచ్ గా నారన్న గారి కవిత రామ్మోహన్ రెడ్డి ఏకగ్రీవం



మర్కుక్ మండలం, డిసెంబర్,3 : స్థానిక సంస్థ ఎన్నికలలో ఎర్రవల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా నారన్న గారి కవిత రామ్మోహన్ రెడ్డి ని, వార్డు సభ్యులను గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై నమ్మకంతో సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామం కొరకు ప్రతినిత్యం ప్రజాసేవలో ముందుండి గ్రామ అభివృద్ధికి తోడ్పడి యువతకు ఉపాధి కల్పించే విధంగా ప్రతి సంక్షేమ పథకాలు గ్రామానికి వచ్చే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా అన్నారు. ఈ విజయాన్ని తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కల్వకుంట్ల చంద్రశేఖర రావుకి కానుకగా అందజేస్తానని తెలియజేశారు. నాకు కృషిచేసిన ప్రతి గ్రామ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, యువతకు, నాపై నమ్మకంతో ముందుకు నడిపించి విజయాన్ని అందించినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు మాజీ సర్పంచ్ కమ్మరి భాగ్య బాలరాజు , మాజీ ఎంపీపీ పాండు గౌడ్ , బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ కృష్ణ, ఎస్సిఎల్ అధ్యక్షులు మాజీ వార్డ్ మెంబర్ గీసు రేణుక మల్లేశం, పరశురాం, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ని కలిసిన రంగారెడ్డి జిల్లా స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బొడ్డు బిక్షపతి



హైదరాబాద్, 3 డిసెంబర్ (నగర నిజం) :అంతర్జాతీయ న్యాయవాదుల దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బొడ్డు బిక్షపతి తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ సాంబశివ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా, పూలబొకేతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ సాంబశివ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాద వృత్తి పవిత్రమైనది, సమాజంలో న్యాయం నిలబెట్టడంలో న్యాయవాదుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. నేరాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం, నేరం చేసిన వారికి కఠిన శిక్షలు అమలు చేసే విధానంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు.న్యాయవాదులందరూ తమ వృత్తి విలువలు, నైతికతను కాపాడుకుంటూ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# వికారాబాద్ నియోజకవర్గంలో రికగనైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఎన్నిక

- ప్రాథమిక పాఠశాలలలో భాషా పండితుల నియామకం చేపట్టాలి
- తెలుగు హిందీ భాషలకు కూడా డబల్ ప్యాటర్న్ ఉపాధ్యాయులను నియమించాలి
- ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు నివ్వాలి
- భాషా పండితులుగా చేసిన కాలానికి నోషనల్ బెనిఫిట్ ఇవ్వాలి
- 190 జీవో సవరించి భాషా ఉపాధ్యాయులకు డిప్యూటేషన్ అవకాశం కల్పించాలి
- ఆర్ యు పి పి నాయకుల డిమాండ్





వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3 నగర నిజం :రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ వికారాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు డాక్టర్ మానుపురి వెంకటేశ్వర్లు నేతృత్వంలో, ప్రధాన కార్యదర్శి ఎజాజ్ అహ్మద్ సమన్వయంతో బుధవారం రోజు వికారాబాద్ లో సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేసి, వివిధ మండలాల రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ మండల కార్యవర్గాలను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం పండిత పరిషత్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డాక్టర్ మానుపురి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శులు రఘునాథ్, డాక్టర్ మున్నూరు రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజాజ్ అహ్మద్, జిల్లా సహాధ్యక్షులు ఎర్రవల్లి రవి, జిల్లా సహా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఫరూక్ పటేల్ మాట్లాడుతూ టెట్ పరీక్ష నుండి భాషా పండితులకు మినహాయింపు కోసం రాష్ట్ర శాఖ కృషి చేస్తుందని మనందరం అందుకోసం ఉద్యమించాల్సిన తరుణం ఆసన్నమైంది అని పిలుపునిచ్చారు. 1/2005 ఆక్ట్ రద్దు కోసం న్యాయ పోరాటం చేయవలసి ఉన్నదని తెలియజేశారు. ఇతర సబ్జెక్టులతో సమానంగా ఉన్నత పాఠశాలలో భాషా ఉపాధ్యాయులను నియమించడం మరియు ప్రాథమిక పాఠశాలలో భాషా పండితులను నియమించడం లాంటి పనులు చేయవలసి ఉన్నదని దానికి పండిత పరిషత్తు మాత్రమే పోరాటం చేస్తున్నదని తెలియజేశారు. ఈ సందర్భంగా వికారాబాద్ మండల అధ్యక్షులుగా విద్యానంద్, ప్రధాన కార్యదర్శిగా స్వరూప, కోశాధికారిగా అరవింద్, మహిళా అధ్యక్షురాలిగా శ్రీదేవి, ఉపాధ్యక్షులుగా ఎన్.ప్రకాష్ రాథోడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.నవాబ్ పేట్ మండల అధ్యక్షులుగా కలీముద్దీన్, ప్రధాన కార్యదర్శిగా జి.శేఖర్, కోశాధికారిగా జి.నర్సింలు, మహిళా అధ్యక్షురాలిగా ఎం.పుష్పలత గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ధారూర్ మండల అధ్యక్షులుగా ఏం.రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా కావలి కిష్టయ్య, మహిళా అధ్యక్షురాలిగా జోసెఫైన్ గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎంపికైన వారికి జిల్లా ప్రధాన కార్యదర్శి చేతుల మీదుగా నియామక పత్రాలు ఇచ్చి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.తదనంతరం ఎన్నికైన మండల బాధ్యులు మాట్లాడుతూ నేటి సమావేశానికి విచ్చేసిన వారికి, కొన్ని అనివార్య కారణాల వలన రాలేనప్పటికీ ఫోన్ల ద్వారా తమ మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. పండిత పరిషత్ బలోపేతం కోసం, భాషోపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తమ శక్తి మేర కృషి చేస్తామని తెలియజేశారు. పండిత పరిషత్ పోరాటం మేరకే చారిత్రాత్మక పదోన్నతులు లభించాయని తెలియజేశారు. మండల భాషోపాధ్యాయులు కూడా సభ్యత్వ నమోదులో ముందుకొచ్చి సహకరించాలని పిలుపునిచ్చారు. భాషోపాధ్యాయుల ఐక్యత మరియు సంఘానికి మద్దతు ఇవ్వడం వలన మరిన్ని విజయాలు సాధించగలమని పేర్కొన్నారు.ఈ ఎన్నికల పరిశీలకులుగా జిల్లా మహిళా సలహాదారులు గీతానందిని, మహిళా అధ్యక్షురాలు సుమాంజలి, ఉపాధ్యక్షురాలు నిర్మల, జిల్లా కార్యదర్శి డి.శ్రీదేవి గార్లు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాషోపాధ్యాయులు సుధాకర్ గౌడ్, ఉమర్ ఖాన్, రాజశేఖర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకురాలు వనజ లక్ష్మి గృహప్రవేశం కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



సికింద్రాబాద్, 3 డిసెంబర్, (నగర నిజం) : బిఆర్ఎస్ నాయకురాలు వనజ లక్ష్మి నూతన ఇంటి గృహప్రవేశం కార్యక్రమం బుధవారం సందడిగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ హాజరై వనజ లక్ష్మి కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. కొత్త ఇంటి నిర్మాణం పూర్తై కుటుంబం కొత్త జీవితాన్ని ప్రారంభించడం ఆనందకరమని ఎమ్మెల్యే తెలిపారు. స్థానిక ప్రజలతో మాట్లాడిన ఆయన ప్రజల అభిరుచి, అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు కొనసాగుతాయని పేర్కొన్నారు.గృహప్రవేశానికి బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు గీత దయాకర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వనజ లక్ష్మి కుటుంబం వచ్చిన ప్రతి అతిథిని ఆత్మీయంగా ఆహ్వానించింది. కార్యక్రమం సంప్రదాయ వైభవంతో సాగింది.

# మాతో పెట్టుకోకండి -టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ

- టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలపై చలో హైదరాబాద్సమస్యల సాధన కోసం రాజధానిలో కదం తొక్కిన జర్నలిస్టులు
- తెలంగాణ సమాచార శాఖ కమీషనర్ కార్యాలయం వద్ద బైఠాయించి జర్నలిస్టుల ధర్నాధర్నాలో పాల్గొన్న ఐజేయూ మాజీ అధ్యక్షుడు దేవులపల్లి అమర్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ




రాజేంద్రనగర్,డిసెంబర్ 3(నగరనిజం ప్రతినిధి):ప్రజలకు ప్రభుత్వానికి మధ్యన వారధిగా పనిచేసే జర్నలిస్టులతో పాలకులు పెట్టుకోరాదని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు. జర్నలిస్టులకు మంజూరు చేయాల్సిన అక్రిడేషన్ కార్డులు, ఇళ్ల స్థలాల మంజూరు, హెల్త్ కార్డుల మంజూరు విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే జర్నలిస్టుల సత్తా ఏమిటో ప్రభుత్వానికి రుచి చూపిస్తామని విరాహత్ అలీ తీవ్రంగా హెచ్చరించారు. తెలంగాణలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ టీయూడబ్ల్యూజే ( ఐజేయూ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బుధవారంనాడు రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని మాసాబ్ ట్యాంక్ వద్ద సమాచార శాఖ భవన్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నేపథ్యంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి, కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ సలీం పాషా ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలివచ్చి చలో హైదరాబాద్ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర నలుమూలల నుండి జర్నలిస్టులు భారీగా తరలివచ్చి ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా కదం తొక్కిన జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడిన యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ..... జర్నలిస్టుల చలో హైదరాబాద్ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు చెప్పారు. గడిచిన బీఆర్ఎస్ ప్రభుత్వం నుండి ప్రస్తుత రేవంత్ రెడ్డి సారుద్యంలోని ప్రజా ప్రభుత్వం వరకు పాలకులు జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధిని ప్రదర్శించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన కొంతకాలంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు,అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ల స్థలాల మంజూరు విషయంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సాహిద్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు కావస్తున్నప్పటికీ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం విషయంలో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విరాహత్ అలీ విమర్శించారు. గడిచిన రెండేళ్లుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం జర్నలిస్టులకు కనీసం అక్రిడియేషన్ కార్డులు మంజూరు చేయలేదని ధ్వజమెత్తారు. హెల్త్ కార్డు మంజూరు చేయడంలో జాప్యం కారణంగా ఆర్థిక స్తోమత లేని జర్నలిస్టులు అనారోగ్యానికి గురై ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనునిత్యం జర్నలిస్టులు పని ఒత్తిడితో అనారోగ్యానికి గురవుతున్న ఎందరో జర్నలిస్టులు లక్షల రూపాయలు వెచ్చించి ఖరీదైన వైద్యాన్ని కొనుగోలు చేయలేక ప్రాణాలు కోల్పోతున్నారని విరాహత్ అలీ ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న వివిధ సమస్యల పరిష్కారంతో పాటు జర్నలిస్టులకు తక్షణమే హెల్త్ కార్డులు, అక్రిడియేషన్ కార్డులు, ఇళ్ల స్థలాల మంజూరు వంటి సమస్యలను పరిష్కరించాలని విరాహత్ అలీ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జర్నలిస్టులతో పెట్టుకోవడం మంచిది కాదని ఆయన సున్నితంగా హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని విరాహత్ అలీ హెచ్చరించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ సమాచార శాఖ భవన్ కార్యాలయం వద్ద టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టులు చేపట్టిన ధర్నా, ఆందోళన కార్యక్రమంలో పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు.

# రోహిత్ రెడ్డి సమక్షంలోభారీగా చేరిన కాంగ్రెస్ నాయకులు

- గులాబీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించిన పైలెట్ రోహిత్ రెడ్డి



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 2:::వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం పెద్దమూల్ మండలం గాజీపూర్ కాంగ్రెస్ నాయకులు రోహిత్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు.గులాబీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించిన పైలెట్ రోహిత్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చని గ్రామాల్లో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చిచ్చు పెడుతున్నాడు..మీరు మీరు కొట్లాడుకోండి., గెలిచినవాడు నావాడు అనే విధంగా ఎమ్మెల్యే ప్రవర్తిస్తున్నారు..ఎన్నో ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు పార్టీలో విలువలేదు..ఈ ఎన్నికలే తాండూరు ఎమ్మెల్యే ఓటమికి మెట్లు..వచ్చే ఎన్నికల్లో రోహిత్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం..గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నపుడు చేసిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమి లేదు..కాంగ్రెస్ పార్టీ నీ వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరిన గాజీపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆనందలక్ష్మీ, సాయిలు గౌడ్, మాజీ ఎంపీటీసీ తిపన్న, రసూల్, లక్ష్మయ్య, హసేన్, శంకరప్ప మరియు పలువురు కార్యకర్తలు..ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోహిర్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు రమేష్, మాజీ సర్పంచ్ వీరన్న, తలారి సుశీల, ముస్తఫా, వెంకటయ్య, వీరేందర్ తదితరులు ఉన్నారు.

# బీఎంఆర్ గారి నాయకత్వాన్ని బలపరుస్తూ నియోజకవర్గంలో 25 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం..

- ఏకగ్రీవమైన సర్పంచ్ లకు శుభాకాంక్షలు తెలిపిన
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 3:::వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కరణ్ కోట్ గ్రామ సర్పంచ్ రాజ్ కుమార్, పెద్దేముల్ మండలం చైతన్య నగర్ గ్రామ సర్పంచ్ గౌరమ్మ శ్రీనివాస్, రుద్రారం గ్రామ సర్పంచ్ ఉప్పరి పద్మమ్మ, బషీరాబాద్ మండలం బాద్లాపూర్ గ్రామ సర్పంచ్ నవనీత చంద్రశేఖర్ ఏకగ్రీవం కావడంతో వారికి శుభాకాంక్షలు తెలిపి, అభినందించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు సర్పంచ్ లకు, వార్డు సభ్యులకు సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజాప్రభుత్వాన్ని బలపరుస్తూ మెజారిటీ గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కావడం సంతోషం.ఎన్నిక జరిగే స్థానాలలో కూడా మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలవబోతున్నారు.మెజారిటీ స్థానాలలో ప్రత్యర్థి పార్టీకి డిపాజిట్ కూడా రావని విశ్వసనీయ సమాచారం అని ఈ సందర్భంగా అన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పట్టించుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం - టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా నేతల హెచ్చరిక

- చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన జర్నలిస్టులకు రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ సలీం పాషా కృతజ్ఞతలు



రాజేంద్రనగర్,డిసెంబర్ 3(నగరనిజం ప్రతినిధి):తెలంగాణలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ సలీం పాషా ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు. మరోవైపు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన రంగారెడ్డి జిల్లా జర్నలిస్టులకు వారు కృతజ్ఞతలు చెప్పారు. గడిచిన కొన్ని ఏళ్లుగా తెలంగాణలో అధికారం చలాయిస్తున్న పాలకులు జర్నలిస్టుల సమస్యల పరిష్కారం విషయంలో నిర్లక్ష్యం చేస్తున్నారని కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, మహమ్మద్ సలీం పాషా విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళు కావస్తున్నా ఇప్పటివరకు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ముందడుగు పడలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం జర్నలిస్టులకు కనీసం హెల్త్ కార్డులు, అక్రిడేషన్ కార్డులు మంజూరు చేసే పరిస్థితి లేకపోవడం దారుణమని విమర్శించారు. ఏళ్ల తరబడి జర్నలిస్టుల సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారధ్యంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని ఎంతగానో ఆశించామని, కానీ జర్నలిస్టులు ఆశలపై కాంగ్రెస్ సర్కారు నీళ్లు చల్లిందని కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, మహమ్మద్ సలీం పాషా వాపోయారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, అక్రిడియేషన్ కార్డులతో పాటు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని శ్రీకాంత్ రెడ్డి, మహమ్మద్ సలీం పాషా ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు. మరోవైపు వందలాదిగా తరలివచ్చి చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన రంగారెడ్డి జిల్లా జర్నలిస్టులకు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, మహమ్మద్ సలీం పాషా కృతజ్ఞతలు చెప్పారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# 'త్యాగాలు బీసీలివై బోగాలు అగ్రకులాలవా?': బీసీ పొలిటికల్ ఫ్రంట్ ఆగ్రహం



హైదరాబాద్, డిసెంబర్ 3, (నగర నిజం): తెలంగాణ మలిదశ ఉద్యమ యువ వీరుడు కాసోజు శ్రీకాంతాచారి 16వ వర్ధంతిని పురస్కరించుకుని బీసీ పొలిటికల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యాలయంలో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బాలగౌని బాల్ రాజ్ గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, వైస్ చైర్మన్ ఎస్. దుర్గయ్య గౌడ్, కన్వీనర్లు బైరు శేఖర్ గంగాపుత్ర, అంబాల నారాయణ గౌడ్, యెలికట్టే విజయ్ కుమార్ గౌడ్, బోయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోయ గోపి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ: నల్లగొండ జిల్లాలో కైలాస్ నేత, యాదగిరి యాదవ్‌లపై కోమటిరెడ్డి బ్రదర్స్ చేసిన దాడులను ఖండిస్తూ, "కోటిన్నర మందితో పారే మూసిలో వారుమనిగి పాప ప్రక్షాళనం చేసుకోవాలి" అని విమర్శించారు. 46వ జీవో ద్వారా స్థానిక సంస్థల నుంచి బీసీలను దూరం చేసిన కాంగ్రెస్, అలాగే బీసీ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టకుండా వివక్ష చూపుతున్న బీజేపీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "పామ్ హౌస్‌కే పరిమితమైన కేసీఆర్‌లను ప్రజాక్షేత్రంలో ఎండగడతాం" అని హెచ్చరించారు. జనరల్ స్థానాల్లో అగ్రకులాలను ఓడించి బీసీలు అధికారం దక్కించుకోవాలని పిలుపునిచ్చారు. అధికార దాహం కోసం బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వారోత్సవాలు జరిపే నైతికత లేదని విమర్శించారు. బీసీ బిల్లు తక్షణమే పార్లమెంటులో ప్రవేశపెట్టి చిత్తశుద్ధిని నిరూపించాలని అన్ని పార్టీలను కోరారు. సామాజిక న్యాయం కోసం శ్రీకాంతాచారి ఆత్మాహుతి చేసుకోగా, నేడు కొంతమంది బీసీ ప్రజాప్రతినిధులు పదవుల కోసం ప్రజల సమస్యలను పక్కనపెడుతున్నారని విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే పదవులకు రాజీనామా చేసి బీసీ ఉద్యమంలోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మధుసుదనాచారి, నాగభూషణం, దామోదర్ గౌడ్, గడ్డమీద విజయ్ కుమార్ గౌడ్, ప్రమీల, హర్షవర్ధన్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

# కాసోజు శ్రీకాంత్ చారి 16వ వర్ధంతి కార్యక్రమంలో ప్రముఖుల నివాళులు



ఎల్బీనగర్, డిసెంబర్ 3, (నగర నిజం) తెలంగాణ మలిదశ ఉద్యమం తొలి అమరుడు కాసోజు శ్రీకాంత్ చారి 16వ వర్ధంతి సందర్భంగా ఆయన స్మారక స్థలంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ కోదండరాం, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, బి.ఎన్.రెడ్డి మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్, కాచం సత్యనారాయణ, బీసీ జేఏసీ స్టేట్ కో ఆర్డినేటర్ గజ్జెల సత్యరాజ్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విగ్రహానికి పూలమాలలు వేసి తెలంగాణ ఉద్యమంలో శ్రీకాంత్ చారి చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, కవులు, కళాకారులు, మేధావులు, వివిధ కుల సంఘాలు, బీసీ సంఘాల ప్రతినిధులు భారీగా పాల్గొన్నారు.

# హస్తినాపురం డివిజన్‌కు రూ.5.70 కోట్ల నిధుల మంజూరు



ఎల్బినగర్, డిసెంబర్ 3, (నగర నిజం) హస్తినాపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీల అభివృద్ధి పనుల కోసం రూ.5 కోట్లు 70 లక్షల నిధులు మంజూరైనట్లు స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, స్థానిక కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ ప్రకటించారు. డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి ఈ నిధులు వినియోగించనున్నట్టు తెలిపారు. మంజూరైన నిధుల వివరాలు: 1.అనుపమ నగర్ పిండి నారాయణరెడ్డి నగర్ ఫేస్1 సీసీ రోడ్ నిర్మాణానికి రూ.1 కోటి 14 లక్షలు 2.అగ్రికల్చర్ కాలనీ 50 అడుగుల రోడ్డు నిర్మాణానికి రూ.1 కోటి 98 లక్షలు 3.హస్తినాపురం నార్త్ ఎక్స్టెన్షన్ సీసీ రోడ్ నిర్మాణానికి రూ.60 లక్షలు 4.టీచర్స్ కాలనీ హనుమాన్ నగర్ (వియా అగ్రికల్చర్ కాలనీ) సీసీ రోడ్ నిర్మాణానికి రూ.1 కోటి 98 లక్షలుకార్పొరేటర్ సుజాత నాయక్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కేవలం 24 నెలల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ఆసక్తితో హస్తినాపురం డివిజన్‌కు సుమారు రూ.100 కోట్ల నిధులు కేటాయించబడినట్టు పేర్కొన్నారు. డివిజన్‌లో ఎక్కడైనా మౌలిక సదుపాయాల అవసరం ఉంటే వెంటనే స్పందించి నిధులు తెప్పించేందుకు కృషి చేస్తున్నానని అన్నారు. ఈ నిధుల మంజూరులో సహకరించినందుకు జిహెచ్‌ఎంసి కమిషనర్ కర్ణన్, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌లకు కార్పొరేటర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఎఫ్‌సిఐ కాలనీ ఫేజ్1లో కొత్త సిసిలు రోడ్డుల పనులకు కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి శంకుస్థాపన




ఎల్బీనగర్, డిసెంబర్ 3, (నగర నిజం) వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఎఫ్ సి ఐ కాలనీ ఫేజ్1లో రూ.36,50,000 నిధులతో మంజూరైన కొత్త సి.సి. రోడ్డుల నిర్మాణ పనులకు సంబంధించిన భూమి పూజ కార్యక్రమంలో కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి గురువారం పాల్గొన్నారు. కాలనీ ప్రజల సమక్షంలో పూజా కార్యక్రమం నిర్వహించి, రోడ్డు పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కాలనీ సంఘ ప్రతినిధులు, పెద్దలు, యువతతో పాటు స్థానిక నివాసితులు హాజరయ్యారు. ఎన్నాళ్ళుగానో పెండింగ్‌లో ఉన్న రోడ్డు సమస్యకు పరిష్కారం లభించడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కావడంతో కాలనీ ప్రజలకు మెరుగైన రహదారి సదుపాయం అందించడానికి త్వరితగతిన పనులు పూర్తి చేస్తామని కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు.

# నాగోల్ శుభం కన్వెన్షన్‌లో జరగనున్న 'వి 4 ఈవెంట్స్'కు కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్‌కు బిజెపి మహిళా నేతల ఆహ్వానం




ఎల్బీనగర్, డిసెంబర్ 3, (నగర నిజం) నాగోల్ శుభం కన్వెన్షన్ హాల్లో ఈనెల 6, 7 తేదీలలో నిర్వహించబోయే వి%-%4 ఈవెంట్స్ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్‌ను బిజెపి మహిళా నాయకురాలు పోరెడ్డి కవిత రెడ్డి మరియు రజిత రెడ్డి మర్యాద పూర్వకంగా వారి కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు వెంకట్ రెడ్డి, గట్టు మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీకాంత్ చారి 16వ వర్ధంతి సందర్భంగా ఎల్బీనగర్ చౌరస్తాలో ఘన నివాళులు



ఎల్బీనగర్, డిసెంబర్ 3, (నగర నిజం) ఎల్బీనగర్ చౌరస్తాలో ఈరోజు మలిదశ తెలంగాణ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంత్ చారి 16వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శివప్రకాష్, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు, వి3 న్యూస్ చైర్మన్ కాచం సత్యనారాయణ గుప్త ప్రధాన అతిథులుగా పాల్గొన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షులు సాల్వచారీ, అజయ్ కుమార్, రవి యాదవ్, రాజేష్, పవన్ గౌడ్ సహా పలువురు ఉద్యమకారులు పాల్గొని అమరుడి సేవలను స్మరించుకున్నారు. ఉద్యమకారుల త్యాగాలతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, శ్రీకాంత్ చారి వంటి యువకుల త్యాగాలు ఎప్పటికీ చిరస్మరణీయమని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# గుండాల శేఖర్ జన్మదిన వేడుకలు ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ అభ్యర్థి గుండాల వేణుగోపాల్



షాద్ నగర్, 3డిసెంబర్ (నగర నిజం) :నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గుండాల వేణుగోపాల్ ఆధ్వర్యంలో గుండాల శేఖర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శేఖర్‌కు పూలమాల వేసి, శాలువాతో సన్మానం చేశారు. గ్రామస్తులు కూడా పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జీడిపల్లి సర్పంచ్ అభ్యర్థిగా తాళ్ల పండుగౌడ్ నామినేషన్ దాఖలు



మెదక్ బ్యూరో: నగర నిజం: మనోహరాబాద్ :మండలం జీడిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి తాళ్ల పండుగౌడ్ నామినేషన్ దాఖలు చేశారు. ఉపసర్పంచ్‌గా అనేక సంవత్సరాలు, వార్డ్ మెంబర్‌గా 20 ఏళ్లపాటు గ్రామానికి సేవలందించినట్లు అభ్యర్థి తెలిపారు. రాబోయే రోజుల్లో జీడిపల్లిని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని మీడియా ముందు వెల్లడించారు.నామినేషన్ కార్యక్రమంలో తాళ్ల శ్రీనివాస్ గౌడ్, బీసీ సంఘం మండల అధ్యక్షులు తాళ్ల లేలేష్ గౌడ్, వంశీ, రవి గౌడ్, పూస బాలేష్, పంపరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొనాయిపల్లి గ్రామంలో నామినేషన్ల సందడి

- సర్పంచ్ అభ్యర్థిగా మన్నే కళ్యాణ్ నామినేషన్ దాఖలు.



మెదక్ బ్యూరో: నగర నిజం: మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల పరిధిలోని కొనాయిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి మన్నే కళ్యాణ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆయన నామినేషన్ ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు.నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పలువురు స్థానిక నేతలు పాల్గొన్నారు.

# వారిలో మాజీ సర్పంచ్‌లు సుధాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పాండు,వైస్ ఎంపీపీ విట్టల్ రెడ్డి,వీధి కుక్కల భయం








గబ్బిలం పేట: నగర నిజం న్యూస్ డిసెంబర్ 3 రాత్రి పూట బయటకు వెళ్లిన ప్రతిసారి వీధి కుక్కల నుండి ప్రాణ భయం తప్పటం లేదని గబ్బిలం పేట ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అరుస్తూ పరుగెత్తే ఈ కుక్కలు బైట నడిచే వారిపై దాడులు చేసి కరిచి ప్రమాదాలకు గురిచేస్తున్నాయని పలువురు వివరించారు.పిల్లలు పాఠశాలకి వెళ్లే సమయాల్లో కూడా కుక్కల గుంపుల వల్ల బయటకు రావడానికి భయపడుతున్న పరిస్థితి నెలకొంది. ఇప్పటికే కొంతమంది కుక్కల దాడికి గురై గాయపడ్డారని స్థానికులు చెబుతున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలను కాపాడాల్సిన బాధ్యత అధికారులదేనని స్థానికులు కమిషనర్ ని వేడుకుంటున్నారు. వెంటనే చర్యలు తీసుకుని వీధి కుక్కల సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.జనజీవనం సజావుగా సాగేందుకు అధికారులు తక్షణమే స్పందించాలని గబ్బిలం పేట ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.దుర్గం దశరథ గౌడ్, వడ్ల మల్లేష్, పోతురాజు కుమార్, మోహన్ రెడ్డి, రమేష్,దుర్గం భానుచందర్ గౌడ్, దుర్గం శ్రావణ్,మాన్య మహేష్, శెట్టి నరసింహులు, శెట్టి రామచంద్ర,మన్నె శ్రీనివాస్, సురేష్, సిహెచ్ గణేష్, సిహెచ్ ఆర్ దినేష్,వై భాగ్యరెడ్డి, విశాల్ తదితరులు ఉన్నారు.గ్రామంలో నామినేషన్ దాఖలుతో ఎన్నికల వేడి మరింతగా పెరిగింది.